మురిసిన మువ్వన్నెలు..!

- వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ


పాతమంచిర్యాల: జెండా ఆవిష్కరిస్తున్న డీపీఎం


జిల్లా కోర్టు ప్రాంగణంలో...


శ్రీరాంపూర్: ర్యాలీలో విద్యార్థులు


భీమారం మండల పరిషత్ కార్యాలయంలో...


చెన్నూర్: జెండా ఎగురవేస్తున్న రవి


నస్పూర్: మున్సిపల్ కార్యాలయం వద్ద...


బెల్లంపల్లి: జాతీయజెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆదివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, ఊరూరా, వాడవాడలా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. మువ్వెన్నెల పతాకాలు చేతబూని ర్యాలీలు తీశారు. పలుచోట్ల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు స్వతంత్ర్య సమరయోధుల వేషధారణల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని సత్కరించారు. బెల్లంపల్లిలో 100మీటర్ల జాతీయ జెండాను పట్టుకుని విద్యార్థులు ఊరేగింపు నిర్వహించారు.శ్రీరాంపూర్‌లో 300మీటర్ల పొడవు జాతీయ పతాకంతో ఓ పాఠశాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కేంద్రంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, డీసీపీ ఎగ్గడి భాస్కర్, ఏసీపీ ప్రకాష్, సీఎఫ్‌ఓ శాంతరామ్, జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశీష్‌సింగ్, ఎఫ్‌డీవో సర్వేశ్వర్‌రావు, ఫ్లైయింగ్ స్క్వాడ్ ఎఫ్‌డీవో వేణుబాబు, ఎఫ్‌ఆర్‌వో రత్నాకర్‌రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి భగవన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, కమిషనర్ మారుతి ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రజినీశ్ జైన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్‌చంద్రారెడ్డి, డీపీఎం స్వర్ణలత, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నీలకంఠేశ్వర్‌రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పాల్గొన్నారు. నస్పూర్‌లో జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్, హాజీపూర్‌లో జిల్లా రవాణా శాఖా అధికారి సంతోశ్, శ్రీరాంపూర్‌లో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్, రామకృష్ణాపూర్‌లో క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, లక్సెట్టిపేటలో జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్, చెన్నూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రాంలాల్ గిల్డా, భీమారంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, మందమర్రిలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లిలో న్యాయమూర్తి ముఖేష్, ఆర్డీవో హరికృష్ణ, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు ప్రవీణ్, ఏసీపీ ఏ.రవికుమార్, జైపూర్‌లో ఏసీపీ వెంకటేశ్వర్లు, ఎస్టీపీపీ ఇన్‌చార్జి ఈడీ శ్రీనివాసులు, ఎస్టీపీపీ వోఅండ్‌ఎం చీఫ్ జెన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.


జైపూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి ఈడీ శ్రీనివాసులు


జైపూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్లు


డీసీపీ కార్యాలయంలో...


శ్రీరాంపూర్: వేషధారణలో చిన్నారులు


లక్సెట్టిపేట: కోర్టులో జెండా ఎగురవేస్తున్న జడ్జి


వేమనపల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


నెన్నెలలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


భీమిని: కన్నెపల్లి పోలీస్‌స్టేషన్‌లో...


జిల్లా కేంద్రంలోని గాంధీపార్కులో...


మంచిర్యాలటౌన్: జెండా ఆవిష్కరిస్తున్న సురేఖ


బెల్లంపల్లి: కోర్టు ఎదుట..


మంచిర్యాలఅర్బన్: విద్యార్థుల ర్యాలీ


భీమారం తహసీల్దార్ కార్యాలయంలో...


క్యాతనపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్


తాండూర్: తహసీల్దార్ కార్యాలయంలో...


బెల్లంపల్లిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో...


కోటపల్లిలో...


నస్పూర్: బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద...


నస్పూర్: తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా వద్ద...


మంచిర్యాలటౌన్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో...


దండేపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో..


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వైద్యులు


మంచిర్యాలఅర్బన్: మహనీయుల వేషధారణలో..


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

క్లుప్తంగా

గణతంత్ర వేడుకలకు ఎమ్మెల్యే దూరం

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదివారం జరిగిన 76వ గణతంత్ర వేడుకలకు హాజరుకాలేదు. రెండు రోజుల ముందు వరకూ ఎమ్మెల్యే బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గవర్గంలో జరిగిన ప్రజాపాలన వార్డు, గ్రామసభల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు ,శ్రేణులతో కలిసి వివిధ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే గణతంత్ర వేడుకల్లో పాల్గొనకపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. దీంతో ఈ సారి జాతీయ జెండాను ఎగురవేసే అవకాశాన్ని వదులుకున్నారు. కాగా ఓ ముఖ్యమైన సమావేశం ఉండటంతో ఎమ్మెల్యే వినోద్ బెంగళూరులో ఉండిపోయినట్లు సమాచారం.

బెల్లంపల్లిలో బాక్స్ క్రికెట్ ప్రారంభం


బాక్స్‌క్రికెట్‌ను ప్రారంభిస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే లక్ష్మి, ప్రవీణ్

బెల్లంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని కుంట రాములు బస్తీలో ఆదివారం బాక్స్ క్రికెట్ ప్రారంభమైంది. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్‌తో కలిసి కుమురంభీమ్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రికెట్‌పై ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో, ప్రత్యేకించి యువకుల్లో ఎంతో క్రేజ్ ఉందన్నారు. క్రీడాకారులకు నిలయమైన బెల్లంపల్లిలో బాక్స్ క్రికెట్ ప్రారంభించడం శుభ పరిణామమని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ పొట్ల సురేష్, ముర్కూరి చంద్రయ్య, బాలాజీ, శ్రావణ్, యువకులు పాల్గొన్నారు.

ఎస్‌ఎస్‌ఎఫ్ చెక్కు అందజేత

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిలో ఓవర్‌మెన్‌గా పనిచేసి గుండెపోటుతో మృతి చెందిన కుక్క సురేష్ కుటుంబానికి కంపెనీ సోషల్ సెక్యూరిటీ ఫండ్ (ఎస్‌ఎస్‌ఎఫ్) మొత్తాన్ని అందించింది. గనిపై ఆదివారం జరిగిన కార్యక్రమంలో గని ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ రూ.62వేల మొత్తాన్ని చెక్కు రూపంలో మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గని మేనేజర్ బ్రహ్మాజీ, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, ఫిట్ సెక్రెటరీ మోతె లచ్చన్న, అధికారుల సంఘం ప్రతినిధి కమ్రుద్దీన్, సంక్షేమ అధికారి బొంగోని శంకర్, యూనియన్ నాయకులు రాచర్ల చంద్రమోహన్, బద్రి బుచ్చయ్య పాల్గొన్నారు.

ఐసీటీసీకి రాష్ట్రస్థాయి అవార్డు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఎయిడ్స్ విభాగానికి చెందిన ఐసీటీసీ కేంద్రానికి రాష్ట్ర ఉత్తమ ఐసీటీసీ కేంద్రంగా అవార్డు వచ్చింది. హైదరాబాద్‌లో ఆదివారం గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వాహకులు అవార్డు అందుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్‌చంద్రారెడ్డి సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, నర్మదను అభినందించారు.

విజేతలకు బహుమతులు


బహుమతి అందజేస్తున్న రైల్వే అధికారులు

బెల్లంపల్లి: బెల్లంపల్లి రైల్వేస్టేషన్ ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఆదివారం రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏ.గోపి బహుమతులు అందజేశారు. క్రీడాపోటీలను విజయవంతం చేసిన క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు శ్యాంకుమార్, ఎం.రతన్, రైల్వే ఇన్‌స్టిట్యూట్ సెక్రెటరీ ఒడ్డి రమేష్, జాయింట్ సెక్రెటరీ డీపీ సాల్మన్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ చైర్మన్ నాగరాజు, సెక్రెటరీ సాంబశివుడు ,రైల్వే కార్మికులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

మహాప్రస్థానం పనులు పూర్తి చేయాలి

మంచిర్యాలటౌన్: పట్టణంలోని గోదావరి నదికి సమీపంలో నిర్మిస్తున్న మహాప్రస్థానం పనులను గడువులోపు పూర్తి చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అధికారులను ఆదేశించారు. మహాప్రస్థానం పనులను ఆదివారం డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. వచ్చే నెల మహాశివరాత్రికి ప్రారంభోత్సవం ఉన్నందునా, ముందుగానే పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

దండేపల్లి/జైపూర్/తాండూర్/బెల్లంపల్లిరూరల్/భీమారం/భీమిని/కోటపల్లి/చెన్నూర్‌రూరల్/నెన్నెల: ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని అర్హులందరికీ అందిస్తామని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. ఆరుగ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలను పార్టీతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భీమారం మండలం దాంపూర్‌లో జిల్లా వ్యవసాయశాఖ అధికారి కల్పన, దండేపల్లి మండలం ధర్మరావుపేటలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, తాండూర్ మండలం గోపాల్‌నగర్‌లో, బెల్లంపల్లి మండలం కన్నాలలో బెల్లంపల్లి ఆర్డీవో పి.హరికృష్ణ, బెల్లంపల్లి మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ సీ.హెచ్ దుర్గాప్రసాద్, జైపూర్ మండలం గంగిపల్లిలో మండల ప్రత్యేక అధికారి, జెడ్పీసీఈవో గణపతి, భీమిని మండలంలోని మల్లీడి, కన్నెపల్లి మండలంలోని టేకులపల్లిలో మండలాల ప్రత్యేకాధికారులు జగన్‌మోహన్‌రెడ్డి, శంకర్, కోటపల్లి మండలం బొప్పారంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్, నెన్నెల మండలం జంగాల్‌పేటలో జిల్లా శిశుసంక్షేమ శాఖ అధికారి రౌవూఫ్‌ఖాన్, చెన్నూర్ మండలం పొక్కూరులో జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి డి.వెంకటేశ్వర్‌రావు లబ్ధిదారులకు పథకాల మంజూరు పత్రాలు అందజేశారు.


దండేపల్లి: కొత్తరేషన్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే

పాలకవర్గానికి వీడ్కోలు

చెన్నూర్: చెన్నూర్ మున్సిపాలిటీ పాలకవర్గానికి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పురాణం సతీష్‌కుమార్, జిల్లా జెడ్పీ మాజీవైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఆత్మీయ అభినందన సత్కార సభ నిర్వహించారు. సభను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్సీ, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ మాట్లాడారు. పాలకవర్గం సభ్యులు ప్రజలకు మేలు చేస్తే రాబోయే రోజుల్లో కూడా ప్రజలు ఆదరిస్తారని పేర్కొన్నారు. అనంతరం చైర్‌పర్సన్ అర్చన రామ్‌లాల్ గిల్డా మాట్లాడుతూ.. ప్రజలు, తోటి పాలకవర్గ, అధికారులు సహకారంతో ఐదేళ్లలో రూ.149కోట్ల నిధులతో మున్సిపాలిటీ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పాలకవర్గ పక్షాన ఏదైనా తప్పులు జరిగితే ప్రజలు క్షమించాలని కోరారు.



వైకుంతధామం పనులు పూర్తిచేయలేదు..

రూ.కోటి నిధులతో వైకుంతధామం చేపడుతామని చెప్పి, నేటి వరకూ ఎందుకు పూర్తి చేయలేదని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి అధికారులను ప్రశ్నించారు. వైకుంటదామం నిర్మాణానికి గోదావరి నది ఒడ్డున రూ.17లక్షలతో మల్లాగౌడ్ అనే రైతు వద్ద స్థలాన్ని సేకరించి నేటి వరకూ డబ్బులు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. దీంతో సభ రసాబాసగా మారింది.

దివ్యాంగులు.. దేశభక్తిలో గొప్పోళ్లు


రెబ్బెనలో జెండా ఆవిష్కరిస్తున్న తుమ్మిడి గుడ్డి

భీమిని: కన్నెపల్లి మండలం రెబ్బెన గ్రామానికి చెందిన తుమ్మిడి గుడ్డి- ఎల్లక్క అనే దివ్యాంగ దంపతులు దేశభక్తిని చాటుకున్నారు. ఆదివారం స్థానికులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. తుమ్మిడి గుడ్డి(పుట్టుకతోనే చూపు లేకపోవడంతో గుడ్డి అనే పేరు స్థిరపడింది) భార్య తుమ్మిడి ఎల్లక్క కూడా దివ్యాంగురాలు. వీరిద్దరూ ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్‌తోనే జీవనం సాగిస్తున్నారు. అందులో కొంత నగదు మిగుల్చుకుని ఇంటి ఎదుట జెండా గద్దె ఏర్పాటు చేశారు. బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. సుమారు వంద మందికి భోజనం ఏర్పాటు చేశారు.

‘చట్టం ఉపసంహరించుకోవాలని నిరసన’

పాతమంచిర్యాల: వ్యవసాయ మార్కెటింగ్‌పై కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విధాన చట్టాన్ని ఉపసహరించుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి లాల్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆదివారం ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిరుపతి, ఏఐకేకేఎస్ నాయకులు గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

జన్నారం: మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారులు కారం శ్రీనివాస్, సుష్మారావు, ఎస్సై రాజవర్ధన్, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ విజ్ఞాన ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతాయని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సతీశ్‌గౌడ్, ఇన్‌చార్జి తిరుపతి, గ్రామ మాజీ ఎంపీటీసీ స్వదేశ్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ రాజగౌడ్, మాలమహానాడు జిల్లా నాయకుడు బాలరాజు, మోకుదెబ్బ జిల్లా నాయకులు శ్రీనివాసగౌడ్, నర్సాగౌడ్, ప్రశాంత్‌గౌడ్, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ప్రదర్శనలు తిలకిస్తున్న తహసీల్దార్, రేంజ్ అధికారులు

కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరణ

మంచిర్యాలఅగ్రికల్చర్: గణతంత్ర దినోత్సవంలో భాగంగా సమీకృత కలెక్టరేట్ ఆవరణలో ఆదివారం ఉదయం 8:30 గంటలకు అదనపు కలెక్టర్ మోతిలాల్ జెండా ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ మోతిలాల్

మహిళా సాధికారతకు కృషి

పాతమంచిర్యాల: మహిళా సాధికారతకు ఎల్‌ఐసీ కృషి చేస్తుందని ఎల్‌ఐసీ మంచిర్యాల శాఖ చీఫ్ మేనేజర్ విశ్వేశ్వర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడారు. బీమా సఖి పథకంలో భాగంగా ఎల్‌ఐసీ మహిళలను ఏజెంట్లుగా తీర్చిదిద్దుతుందన్నారు.